నర్సింహులపేట: రైతు వేదికలో మాట్లాడుతున్న డీఏవో అభిమన్యుడు

రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి అందిస్తాం

జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు

నర్సింహులపేట, జూలై 1: రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వానికి అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము అధ్యక్షతన నిర్వహించిన స్పెషల్ జనరల్‌బాడీ సమావేశంలో రైతు భరోసాపై సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఎక్కువ మంది రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని, ఉద్యోగులు, బీడు భూములకు రైతు భరోసా నిలిపివేయాలని సూచించారు. సమావేశంలో శ్రీనివాస్, వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, ఏఈవో రామకృష్ణ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

మహబూబాబాద్ రూరల్: పట్టణ శివారులోని ఐటీగడ్డతండా రైతు వేదికలో సోమవారం పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ ఆధ్వర్యంలో అధికారులు రైతుభరోసాపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. పదిఇ ఎకరాలలోపు రైతులకు రైతు భరోసా అందించాలని పలువురు రైతలు తమ అభిప్రాయాలను తెలిపారు. వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తేనే వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లరని, నిజమైన రైతులకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా సహకార సంఘం అధికారి వెంకటేశ్వర్లు, ఏవో తిరుపతిరెడ్డి, సీఈవో ప్రమోద్, మండల ఏఈవోలు పాల్గొన్నారు.

అర్జీలను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జూలై 1 : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులను అధికారులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌టొప్పోతో కలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 161 ఫిర్యాదులు అందాయని, అధికారులు సత్వరమే వాటిని పరిశీలించి, పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అత్యధికంగా వ్యవసాయ శాఖ, డీఆర్డీవో, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖకు సంబంధించి వచ్చాయన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.

కోడి చెరువును కాపాడాలి రైతుల వినతి

గూడూరు: మండల కేంద్రంలో ఎన్‌హెచ్ –365కి ఆనుకొని ఉన్న కోడి చెరువును అక్రమార్కుల చెర నుంచి కాపాడలని కోరుతూ పలువురు రైతులు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. గూడూరు, మచ్చర్ల, బ్రహ్మణపల్లి, ఏపూర్ గ్రామాలకు చెందిన 350 ఎకరాల భూమి కోడి చెరువు కింద సాగవుతున్నదన్నారు. కొందరు అక్రమార్కులు జేసీబీలతో మొరం తీసి చెరువును ధ్వంసం చేశారని, శిఖం భూముల్లో కొంతమంది వ్యవసాయం చేస్తూ మట్టితో పూడ్చివేశారని మరికొంతమంది రియల్ దందా చేస్తున్నారని అన్నారు. అక్రమంగా చెరువులో వ్యవసాయ బావులు కూడా తవ్వారని ఆరోపించారు. రెవెన్యూ, ఐబీ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే చెరువుకు హద్దులు నిర్ణయించి, ట్రెంచ్ తీసి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో రైతులు నూకల ఉపేందర్, జూలూరి వెంకన్న, సమ్మెట శ్రీనివాస్, ధరావత్ వెంకన్న, భీక్యా, రాసాల యాకయ్య, యాకయ్య, ఎల్లయ్య, మహేందర్, వెంకన్న ,సోమయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

గూడూరు: సీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సూచించారు. మండలంలోని సీతానగరం గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాల, గూడూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, హాజరు పట్టికలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా గూడూరులోని సీహెచ్‌సీకి చేరుకొని దవాఖాన గదులను పరిశీలించారు. వైద్యుడితో మాట్లాడి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కేసముద్రంలో పాఠశాలల్లో తనిఖీ

కేసముద్రం : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కల్వల గ్రామంలోని మోడల్ స్కూల్‌ను సోమవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తాగు నీటి వసతి, మరుగుదొడ్లు, మూత్రశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ దామోదర్ ఉన్నారు.

అక్రమ అరెస్ట్‌లు సిగ్గుచేటు

బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి

తొర్రూరు, జూలై 1: నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మోతీలాల్ నాయక్‌ను పరామర్శించి మద్దతు తెలుపడానికి వెళ్లిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అరెస్టు చేయడం సిగ్గుచేటని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు. నిరుద్యోగ జేఏసీ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారికి రూ.4వేలు నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, 25వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దంతాలపల్లి, జూలై 1: దంతాలపల్లి, పెద్దముప్పారం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో చెట్ల తొలగింపు, మరమ్మతు దృష్ట్యా మంగళవారు ఉదయం 8 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రవీణ్ సోమవారం తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాడెద్దు పొడిచి రైతు మృతి

మహబూబాబాద్ రూరల్, జూలై 1 : కాడెద్దు పొడిచి రైతు మృతి చెందిన ఘటన మండల శివారులో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని ఇస్లావత్ తండా (ఎస్) గ్రామ పంచాయతీ శివారు బిచ్చాతండాకు చెందిన భూక్యా శ్రీను (47) తనకు ఉన్న పొలాన్ని సాగు చేసుకొని జీవిస్తున్నాడు. వర్షానికి కాడెద్దులు తడుస్తుండడంతో వాటిని లోపల కట్టేసేందుకు వెళ్లగా, ఒక కాడెద్దు శ్రీనును పొడవడంతో ఇంటి గోడకు బలంగా తగిలి తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు గమనించి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. శ్రీనుకు భార్య నానుకి, ఇద్దకు కూతుళ్లు, కొడుకు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరు..

డోర్నకల్: అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని హూన్య తండాలో సోమవారం జరిగింది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. తండాకు చెందిన భూక్యా బిక్కు (28) అనారోగ్యంగా ఉండడంతో జూన్ 12న ఖమ్మం జిల్లాలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించుకున్నాడు. అయినా తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. మృతికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. బిక్కుకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. తండ్రి గన్యా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేజీబీవీలో వైద్య శిబిరం

గూడూరు, జూలై 1: బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాల (కేజీబీవీ)లో సోమవారం అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ యమున ఆధ్వర్యంలో 41 మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సునీత, సీహెచ్‌వో సీతమ్మ, వైద్య సిబ్బంది గణేశ్, అరుణమ్మ, రజిత, సర్దార్ బాబు, బాలు, సునీత పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ విజయశ్రీ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : డాక్టర్ విజయశ్రీ

మహబూబాబాద్, జూలై 1 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజయాస్ హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ విజయశ్రీ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వేల్పుల సత్యంగనర్ కాలనీలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో సుమారు 150 మంది కాలనీవాసులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ విజయశ్రీని కాలనీవాసులు సన్మానించారు. సిబ్బంది వసంత్, నందు, కల్యాణ్, పద్మ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రకృతిపై రాసిన కవిత్వానికి సత్కారం

ఇనుగురి, జూలై 1: 'మనం నాటే పచ్చని చెట్లు .. ప్రకృతి మాతకు పచ్చబొట్లు.. మానవాళికి ఆయువుపట్లు' అంటూ ప్రకృతిపై కవిత్వం రాసిన మండల కేంద్రానికి చెందిన కవి శీలం రాజిరెడ్డికి ఘనసత్కారం దక్కింది. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతిపై తాను రాసిన కవిత్వానికి శ్రీశ్రీ కళావేదికవారు సూర్యాపేటలోని సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్లో జరిగిన కవి సమ్మేళనంలో ఘనంగా సత్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక సంఘం అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య సలహా మండలి సభ్యుడు నాళేశ్వరం శంకరం, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, రమావతి, ఈశ్వరీ భూషణం, రామాచారి పాల్గొన్నారు.

కవి రాజిరెడ్డిని సన్మానిస్తున్న రచయితలు

సమాజ సేవే 'లయన్స్ సేవాతరుణి' ధ్యేయం

తొర్రూరు, జూలై 1: సమాజ సేవే ధ్యేయంగా లయన్స్ సేవా తరుణి పని చేస్తుందని సేవా తరుణి అధ్యక్షురాలు మాదవపెద్ది వాణి అన్నారు. సోమవారం పట్టణంలోని కేంద్రంలో త్రిపురేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఉచితంగా అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజహితం కోసం సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ఎన్నో కార్యక్రమాలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఫత్తేపురం ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగవాణి, శ్రీదేవి, రాధిక, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య ఆశయాలే యువతకు ఆదర్శం

బయ్యారం, జూలై 1: యువత పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎన్డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా నాయకుడు నందగిరి వెంకటేశ్వర్లు సూచించారు. సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఖమ్మంలో నిర్వహించనున్న దొడ్డి కొమురయ్య వర్ధంతి ప్రదర్శన – సదస్సు పోస్టర్‌ను సోమవారం గడ్డం వెంకట్రాయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం రాచరికానికి నాడు భూస్వామ్య వ్యవస్థ పునాదిగా ఉండేదని, సాయుధ పోరాటంతో కూలదోసి మొదటి అమరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో నిలిచాడని తెలిపారు. యాకన్న, ఊకే పద్మ, రామగిరి బిక్షం, రాకేశ్, సంగన్న, ఐలయ్య, యుగేంధర్, నాగేశ్వర్ రావు, మహేశ్, రమేశ్, శేషు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భర్త హఠాన్మరణం

కుటుంబంలో తీవ్ర విషాదం

కృష్ణ(ఫైల్)

మహబూబాబాద్ రూరల్, జూలై 1 : మాజీ సర్పంచ్ అజ్మీరా సరిత భర్త కృష్ణ (38) హఠాన్మరణం చెందిన ఘటన మండలంలోని తూర్పుతండాలో సోమవారం ఉదయం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుతండాకు చెందిన మాజీ సర్పంచ్ అజ్మీరా సరిత భర్త కృష్ణ వ్యవసాయం చేస్తు జీవిస్తున్నాడు. రెండు రోజుల నుంచి అనారోగ్యంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం జిల్లాలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ అవసరాల కోసం, సర్పంచ్‌గా ఉన్నప్పుడు పలు అభివృద్ధి పనుల కోసం రూ.10లక్షల వరకు అప్పులు చేశాడు. అభివృద్ధి పనుల బిల్లులు రాకపోవడంతోపాటు కుటుంబ అవరాల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక తీవ్ర మనోవేదనకు గురై, అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కృష్ణకు భార్య సరిత, కొడుకు, కుమార్తె ఉన్నారు. కృష్ణ హఠాన్మరణంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

దాడి కేసులో ముగ్గురు అరెస్టు

3 బైక్‌లు స్వాధీనం, రిమాండ్‌కు తరలింపు

నర్సింహులపేట, జూలై 1: వ్యక్తిపై అకారణంగా దాడి చేసిన ఆరుగురిపై కేసు నమోదు చేశామని, అదుపులోకి తీసుకున్న ముగ్గురిని అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గంధ్రాజ్ సతీశ్ తెలిపారు. దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన షేక్ పాషా పడమటిగూడెంలోని స్నేహితుడి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో నర్సింహులపేటకు చెందిన కొందరు యువకులు బైక్‌లపై వెళ్లి పాషాపై దాడి చేయగా తీవ్రంగా గాయాలయాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసి, ధర్మారపు రవితేజ, తరాల అఖిల్, మందుల అరవింద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారి నుంచి బైక్‌లను స్వాధీనం చేసుకొన్నారు. మిగతా ముగ్గురు చౌడారపు విక్రమ్, ఎర్ర నిఖిల్, ఎర్ర నితీశ్‌ను త్వరలో పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామని ఎస్సై తెలిపారు.

డాక్టర్ చైతన్యను సన్మానిస్తున్న సిబ్బంది

ఘనంగా డాక్టర్స్ డే

దంతాలపల్లి, జూలై 1: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖనాలో వైద్యాధికారి చైతన్యను శాలువాలతో సన్మానించారు. వైద్య వృత్తి ఎంతో గోప్పదని కొనియాడారు. హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, స్టాఫ్‌నర్సు స్వప్న, డీఈవో వినోద్, ఎంఎల్‌హెచ్‌పీలు అన్వేశ్, మహేశ్వరి, ఏఎన్ఎం కళావతి, సిబ్బంది రెహమాన్, సరిత పాల్గొన్నారు.

బదిలీపై 75 మంది వెళ్లారు.. 64 మంది ఉపాధ్యాయులు వచ్చారు

నెల్లికుదరు, జూలై 1: రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా మండలంలోని నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత, మునిగలవీడు, ఆలేరు, మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌ల పరిధిలో పనిచేస్తున్న మొత్తం 75 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా, 64 మంది వేర్వేరు మండలాల నుంచి వచ్చి విధుల్లో చేరినట్లు ఎంఈవో గుగులోత్ రాము తెలిపారు. సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రిలీవింగ్, జాయినింగ్ ఆర్డర్లను కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు మంగతాయి, రాందాస్, జీవన్‌కుమార్, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎంఈవో రాము

బయ్యారం: లక్ష్మీనర్సింహాపురంలో పోషక దినోత్సవ ర్యాలీలో డాక్టర్ సాగర్, సిబ్బంది

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పోషకాహారం

బయ్యారం, జూలై 1 : అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పోషకాహారం లభిస్తున్నదని ఎంపీడీవో శ్రీనివాసరావు, వైద్యాధికారి సాగర్ అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీనర్సింహాపురం, బయ్యారం, జగ్గుతండా సెంటర్లలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య, పోషక దినోత్సవాన్ని నిర్వహించారు. బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమారి, సూపర్‌వైజర్లు సర్దార్ బీ, జ్యోతి, సెక్రటరీలు రాంబాబు, ఉషా, టీచర్లు లలిత, సునీత, ముకుందా పాల్గొన్నారు.

మాతా, శిశు సంరక్షణే లక్ష్యం

మరిపెడ: మాతా, శిశు సంరక్షణే ఐసీడీఎస్ లక్ష్యమని సూపర్‌వైజర్ పద్మ అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని తండాధర్మారం గ్రామంలో నిర్వహించిన పోషణ దినోత్సవంలో బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల ద్వారా గ్రామీణ మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది సుశీల, నాగచంద్ర, రోజ పాల్గొన్నారు.

విద్యార్థుల బోధనా ఫీజులు విడుదల చేయాలి

తొర్రూరు, జూలై 1: విద్యార్థుల బోధనా ఫీజులు, ఉపకార వేతన బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బందు మహేందర్ అన్నారు. సోమవారం తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరా రు. నాయకులు రామరాజు, యాకయ్య, వెంకన్న, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ యాదగిరిరెడ్డి

అర్హులైన రైతులకు 'రైతు భరోసా'

డీసీసీబీ డైరెక్టర్ యాదగిరిరెడ్డి

మరిపెడ, జూలై 1: అర్హులైన ప్రతి సన్న, చిన్నకారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట పెట్టుబడి కింద రైతు భరోసా అందిస్తుందని డీసీసీబీ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మరిపెడలోని మున్సిపల్ కేంద్రంలో సహకార పరపతి సంఘం కార్యాలయంలో వ్యవసాయ అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో డీఏవో అభిమన్యుడు, అధికారులు శ్రీనుబాబు, శ్రీకాంత్, మంగమ్మ, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువుపై పాలకుల చిన్నచూపు

- వెంటనే కాల్వల శాశ్వత మరమ్మతు చేపట్టాలి
- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మండా రాజన్న

బయ్యారం, జూలై 1 : బయ్యారం పెద్దచెరువుపై పాలకులు చిన్నచూపు చూస్తున్నరని జిల్లా కార్యవర్గ సభ్యుడు మండ రాజన్న అన్నారు. మండలంలోని వేజళ్ల సైదుల్‌రావు భవన్‌లో చంటి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. పెద్దచెరువు అభివృద్ధిని పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రధాన కాల్వలను పూర్తిస్థాయిలో మరమ్మతు చేయకపోవడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారని అన్నా రు. ఆయకట్టు చివరి రైతులకు సక్రమంగా నీరు అందక పంటలు నష్టపోతున్నట్లు తెలిపారు. శతాబ్దాల క్రితం నిర్మించిన కాల్వలు శిథిలావస్థలకు చేరాయన్నారు. జిల్లాకు చెంది న ఇద్దరు మంత్రుల సహకారంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య చెరువు, కాల్వలను అభివృద్ధి చేయాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు .ఈ సమావేశంలో మండల కార్యదర్శి నంబూరు మధు, నాయకులు యాకూబ్, తిరుపతి రావు, మోహన్ రావు, పురుషోత్తం ,శిలార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు : కమిషనర్

మరిపెడ, జూలై 1: తడి, పొడి వ్యర్థాలను మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని మున్సిపల్ కమిషనర్ స్వామి అన్నా రు. సోమవారం మండల కేంద్రంలో ని 13వ వార్డులో జరిగుతు న్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజలు సహకరిస్తేనే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యమవతుందన్నారు. వీధుల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ స్వామి

నేడు వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

మహబూబాబాద్ రూరల్, జూలై 1: జమాండ్లపల్లి గ్రామంలో నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం నేడు ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామస్తులు పూజలు చేయనుండగా, ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు గోపూజ, విశ్వక్సేనారాధన, స్వస్తి వాచనము, 9:30గంటలకు రక్షాబంధనం, ఆచార్యాది రుత్విక్ వరణం, అఖండ దీపస్థాపన, నవ కలశస్థాపనం, 11గంటలకు స్వామి వారి కల్యాణం, తీర్థ ప్రసాదాల వితరణ, అభిషేకాలు, అనంతరం అన్నదానం చేయనున్నారు. కాగా, ఈ ఆలయాన్ని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన నామిరెడ్డి సీతారాంరెడ్డి నిర్మించారు. ప్రస్తుతం ఆయన హన్మకొండలో స్థిరపడినా, పుట్టిన ఊరికి ఎంతోకొంత సహాయం చేయాలనే తపనతో తన సొంత స్థలంలో గతేడాది ఈ ఆలయాన్ని నిర్మించారు.

వేంకటేశ్వర స్వామి ఆలయం

జీవకోటికి చెట్లే ప్రాణాధారం

- మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి
- వనమహోత్సవంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పెద్దవంగర: చిన్నవంగర కేజీబీవీలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

తొర్రూరు, జూలై 1: ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని పత్తేపురం, పోలేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్నఅంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, ఎంపీడీవో షేక్ సలార్‌భాషా, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ యుగేంధర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా కంటాయపాలెం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. ఏఎపీసీ చైర్మన్ కవిత, కార్యదర్శి మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కను నాటి రక్షించాలి

కేసముద్రం : ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి రక్షించాలని జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామాల్లో మొక్కలను నాటారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ అంబటి లక్ష్మి, సింగిల్ విండోవైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, ఆగి వెంకన్న, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, సామ సుధాకర్‌రెడ్డి, పరంకుశం శ్రీహరి, ఈవో అశోక్ పాల్గొన్నారు.

ప్రకృతి పునరుజ్జీవనానికి మొక్కలు నాటాలి

కురవి: ప్రకృతి పునరుజ్జీవనానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ గుగులోత్ పద్మావతీరవినాయక్, జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి అ